మక్తల్‌లో అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

కొత్తకోటలో మంత్రి హరీశ్‌రావును గజమాలతో సత్కరిస్తున్న నేతలు

కోస్గి ప్రభుత్వ దవాఖానలో వైద్య సిబ్బందితో మంత్రి హరీశ్‌రావు సెల్ఫీ

కొత్తకోటలో డోలు వాయిస్తూ ర్యాలీగా వస్తున్న కళాకారులు

మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

బీజేపీ లేచేది లేదు.. కాంగ్రెస్ గెలిచేదిలేదు

- ముచ్చటగా మూడోసారి కేసీఆరే సీఎం
- కొడంగల్‌లో నరేందర్‌రెడ్డిని గెలిపించాలి
- కోస్గిని రెవెన్యూ డివిజన్‌గా మారుస్తాం
- ఓటుకు నోటులో రేవంత్‌కు జైలు ఖాయం
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- కోస్గిలో 50 పడకల దవాఖాన ప్రారంభం
- బీఆర్ఎస్‌ను ఢీకొనే దమ్ముంది కాంగ్రెస్‌కు
- మైనింగ్ శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి

కోస్గి, అక్టోబర్ 4 : తెలంగాణలో బీజేపీ లేచేదిలేదు.. కాంగ్రెస్ గెలిచేది లేదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. బుధవారం కొడంగల్ నియోజకర్గం కోస్గి మండలంలోని 50 పడకల ప్రభుత్వ దవాఖానను మంత్రి ప్రారంభించారు. అనంతరం సీసీరోడ్లు, ముదిరాజ్ భవనం, యాదవ్ భవనం, అంబేద్కర్ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. ప్రభుత్వ దవాఖాన నుంచి శివాజీ చౌరస్తా వరకు భారీ ర్యాలీతో పాల్గొన్నారు. కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదిక సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధిని చేసింది శూన్యమన్నారు. నరేందర్‌రెడ్డి తక్కువ కాలంలోనే ఊహించని అభివృద్ధి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.500కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి డబ్బులు పంచి గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24గంటల ఉచిత కరెంట్, ప్రభుత్వ దవాఖానలో డెలివరీలు చేసి కేసీఆర్ కిట్టు అందించడమే కాకుండా వాహనంలో తీసుకొచ్చి జాగ్రత్తగా ఇంటికి చేరుస్తున్నామన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ రూ.500 పింఛన్ అందిస్తూ తెలంగాణలో రూ.4వేలు అందిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని, పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కోస్గిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేసి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో ప్రతి ఎకరాకు నీరు పారిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతిపక్షాలు ఎన్నిడ్రామాలు చేసినా బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయమన్నారు. తప్పులకు పాల్పడే రేవంత్‌రెడ్డి కావాలో.. ధర్మం వైపు ఉండే ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి కావాలో ఆలోచించి ప్రజలు నిర్ణయం తీసుకోవాలని కోరారు. మాయమాటలకు మోసపోయి ఓటు వేస్తే అభివృద్ధి వెనక్కిపోతుందన్నారు.

రేవంత్‌ను నమ్మితే గోసపడుతాం : మంత్రి మహేందర్‌రెడ్డి

మంత్రి మహేందర్‌రెడ్డి మట్లాడుతూ.. కొడంగల్ నియోజకర్గం వెనుపడిన ప్రాంతంగా ఉండేదని, పట్నం నరేందర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. కాంగ్రెస్ నాయకులు కేవలం ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు అడుగుతారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కొడంగల్ నుంచే పోటీ చేసి సీఎం అవుతానని రేవంత్‌రెడ్డి పగటికలలు కంటున్నారని, ప్రజలు ఆయనను నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

కోస్గిలో దవాఖానను ప్రారంభిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, మహేందర్‌రెడ్డి

కోస్గిలో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు

పాలమూరు నీటితో రైతుల పాదాలు కడుగుతాం

మహబూబ్‌నగర్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పాలమూరు ఎత్తిపోతల పథకం నీళ్లు తెచ్చి పాలమూరు ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇటీవలే సీఎం కేసీఆర్ ప్రారంభించారని, పంపింగ్ అవుతున్నదని, టన్నెళ్లు ఐపోయినయ్.. రిజర్వాయర్లు ఐపోయినయ్.. కాల్వలు తవ్వుకునుడు.. నీళ్లు తెచ్చుడే మిగిలిందన్నారు. ఏడాదిలోగా పాలమూరు నీళ్లను తెచ్చి రైతుల పాదాలు కడుగుతామని స్పష్టం చేశారు. బుధవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డిలతో కలిసి రూ.వందల కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. నారాయణపేట జిల్లా కోస్గి, మక్తల్, వనపర్తి జిల్లా కొత్తకోటలో నిర్వహించిన బహిరంగ సభల్లో మంత్రి మాట్లాడారు. ఇయ్యాల నల్లా తిప్పితే నీళ్లు ఎట్రాగైతే వస్తున్నయో మీ పాలంలోని ప్రతిగుంటకు కృష్ణజలాలు పారించి మీ అందరి రుణం తీర్చుకుంటామన్నారు. సీఎం కేసీఆర్ అంటే ఒక నమ్మకంమని.. మన కోసం మంచి పనులు చేయాలని నిరంతరం ఆలోచించి అందుకు కృషి చేస్తున్నారన్నారు. కర్ణాటకలో 24గంటలు కరెంట్, రెండువేల పింఛన్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ ఇస్తున్నారా అని ప్రశ్నించారు. అక్కడ కరెంట్ ఖచ్చితంగా చెతులెత్తేసిండ్రని, బస్సులు బంద్ అయినయినవని.. అలాంటోళ్లు ఇక్కడొచ్చి ఏదో చేస్తామని చెబితే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. 2009లో కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో తండాలను పంచాయతీలను చేస్తామని, ఆరుకిలోల బియ్యం ఇస్తామని, 9గంటల కరెంట్ ఇస్తామని ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేని చేతగాని పార్టీ కాంగ్రెస్ అన్నారు. త్వరలో ప్రతిపక్షాల దిమ్మతిరిగే మ్యానిఫెస్టో బీఆర్ఎస్ నుంచి రాబోతున్నదని, వాళ్ల మైండ్ బ్లాక్ అయిపోతదన్నారు. ఇప్పటికే బీజేపోళ్లు జాకీ వేసి లేపినా లేసేటట్లు లేరని.. కాంగ్రెసోళ్లు గెలిచేటట్లు లేరన్నారు. ఎవరెన్ని అబద్ధాలు చెప్పినా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారని ఢీమా వ్యక్తం చేశారు. కాంగ్రెసోళ్లకు లీడర్‌లేడని.. బీజేపోళ్లకు క్యాడర్ లేదని ఎద్దేవా చేశారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అంటే.. ఖచితంగా పోదాంపద బిడ్డా సర్కారు దవాఖానకు అని పాటలు పాడే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో వంద పడకల దవాఖాణను నిర్మించాలని సీఎం కేసీఆర్ ఆదేశాలిచ్చారన్నారు. భవిష్యత్‌లో ఐసీయూను ఏర్పాటు చేస్తామని, డయాలసిస్ సెంటర్‌ను కూడా ఇస్తామన్నారు. బస్తీ దవాఖానలు, ప్రతి నియోజకవర్గానికి దవాఖాన, ప్రతి జిల్లాకు ఓ మెడికల్ కాలేజ్, హైదరాబాద్‌లో సూపర్‌స్పెషాలిటీ దవాఖాన నిర్మించామన్నారు. దేవరకద్ర నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఆడిగినందుకు ఓ డయాలసిస్ సెంటర్‌ను మంత్రి హరీశ్‌రావు మంజూరు చేశారు.

మదనాపూర్‌లో మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డబుల్‌బెడ్రూం లబ్ధదారులు

మంత్రి హరీశ్‌రావు సభకు వస్తున్న దివ్యాంగురాలు

ఇక్కడే ఎన్నికల రిజల్ట్ తేలిపోయింది..

టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆమెరికాలో రైతులకు మూడు గంటలు కరెంట్ ఇస్తే సాలన్నడు.. మూడు గంటల కరెంట్ సరిపోతాడా అని మంత్రి హరీశ్‌రావు ప్రజలను అడిగారు. మూడు గంటల కరెంట్‌తో మూడికరాలు పార్తడా అన్నారు. 24గంటల కరెంట్ కావాలనుకున్నోళ్లు చేతులెత్తమని అనగానే..అందరూ చేతులెత్తారు.. మీడియా వాళ్లు జర ఈ దృశ్యం రేవంత్‌కు సూపియం డ్రి అంటూ మంత్రి చెప్పారు. ఇక రెవంత్ చెప్పినట్లు మూడు గంటలు కరెంట్ కావాలనుకున్నోళ్లు చేతులు ఎత్తండి అంటే ఒక్కరూ ఎత్తలేదు. ఇక్కడే ప్రజలు ఎన్నికల రిజల్ట్ తేల్చేశారని, కాంగ్రెస్ పని ఖతం..బీజేపీ జాకీలేపి ఎత్తినా రాదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రేవంత్ ముక్కు నేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిస్తే.. అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ వస్తే చీకటి అయితదన్నారు. తెలంగాణ వచ్చినంక ఆమాటలు అన్న కిరణ్‌కుమార్ రెడ్డి బతుకే చీకటి అయిపోయిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కనబడం లేన మనిషిని, గతంలో కంటే భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించాలని కోరారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి ఎవరైనా పోటీ ఉన్నారా.. పోటీచేసి గెలిచే దమ్ము కాంగ్రెసోళ్లకు ఉన్నదా అంటూ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని.. ఇక్కడ జులూసీ చూస్తుంటే ఎన్నికల్లో గెలిచినసంబురం కనిపిస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఆల మంజుల దంపతులు, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, టీఎస్ఎండబ్ల్యూడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ కృష్ణమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రవీందర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ హనుమాన్‌రావు, కురుమూర్తి స్వామి ఆలయ పాలక మండలి సభ్యుడు గోపిస్వామి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదగిరి, యూత్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలె

మదనాపురం, అక్టోబర్ 4 : రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, లబ్ధి పొందిన ప్రతి కుటుంబం సీఎం కేసీఆర్ వెంట నడవాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో నిర్మించిన 136 డబుల్ బెడ్రూం ఇండ్లను ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఆల మంజుల దంపతులు, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, టీఎస్ఎండబ్ల్యూడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ కృష్ణమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రవీందర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ హనుమాన్‌రావు, కురుమూర్తి స్వామి ఆలయ పాలక మండలి సభ్యుడు గోపిస్వామి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదగిరి, యూత్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం అండతో నిధుల వరద : ఎమ్మెల్యే ఆల

వనపర్తి, అక్టోబర్ 4 : నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దేవరకద్రకు 100 పడకల, కొత్తకోటకు 30 పడకల దవాఖానలను సీఎం కేసీఆర్ ఆశీస్సులు, మంత్రి హరీశ్‌రావు సహకారంతో ప్రారంభించినట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. అలాగే దేవరకద్రకు డయాలసిస్ సెంటర్ మంజూరు కాగా మదనాపురంలో 136 డబుల్ బెడ్రూం ఇండ్లను మంత్రి హరీశ్‌రావు ప్రారంభించడం సంతోషంగా ఉన్నదన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని కోరినన్ని నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుండడంతో ఇంత అభివృద్ధి సాధ్యమైందన్నారు. ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు, రెండు మున్సిపాలిటీల్లో ఒక్కొదానికి రూ.40 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసుకున్నట్లు తెలిపారు. రూ.250 కోట్ల వ్యయంతో రెండు వాగులపై చెక్ డ్యాంలు నిర్మించి 98 వేల ఎకరాలకు సాగునీరు పస్తుందన్నారు. ముఖ్యమంత్రికి, హరీశ్‌రావుకు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మరింత ప్రగతి చేసి చూపుతానన్నారు.

సర్కారు సారె బతుకమ్మ చీర

కొత్తకోట, అక్టోబర్ 4 : మహిళలకు సర్కారు అందిస్తున్న సారె.. బతుకమ్మ చీర అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. బుధవారం కొత్తకోటలో దేవరకద్ర నియోజకవర్గానికి మంజూరైన రూ.35 కోట్లతో నిర్మించనున్న వంద పడకల దవాఖాన, కొత్తకోటలో రూ.5.75 కోట్లతో నిర్మిస్తున్న 30 పడకల దవాఖాన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ఆలతో కలిసి మంత్రి భూమి పూజ చేశారు. అలాగే కోటీ 50 లక్షలతో బైపాస్ రోడ్డు, రూ.50 లక్షలతో కృష్ణుని ఆలయం వద్ద సీసీ రోడ్డు, శాలివాహన, మైనార్టీ కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ చేశారు. అనంతరం యువకులకు క్రికెట్ కిట్లను, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.

- సాగునీటితో పూర్తిగా సస్యశ్యామలం చేస్తాం
- కేసీఆర్ వచ్చాకే పాలమూరు జీవితాల్లో వెలుగు
- ప్రతి నియోజకవర్గానికి వంద పడకల దవాఖాన
- మన మ్యానిఫెస్టో వస్తే ప్రతిపక్షాలకు మైండ్‌బ్లాంకే
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

కర్ణాటకలో కాంగ్రెస్ ఉచిత హామీలపై జనాగ్రహం : ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కర్ణాటక ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత హామీలపై అక్కడి ప్రజలు మూడు నెలలకే ప్రభుత్వంపై తిరగబడడం మొదలుపెట్టారని నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన కన్నడ ఆసెంబ్లీ ఎన్నికల్లో చేతగాని హామీలతో కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టించిందని విమర్శించారు. అక్కడ ఉచిత కరెంట్ లేదు.. పేదలకు రేషన్ బియ్యం ఇవ్వడం లేదు.. అక్కడికి వెళ్లి ప్రత్యక్షంగా చేశాను.. సామాన్యులు నిత్యం రోడ్లపైకి వచ్చి ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. చిట్టెం నీళ్ల రాముడిగా పేరు సంపాదించారన్నారు. నియోజకవర్గ ప్రజలతో కుటుంబ సభ్యుడిలా ఆయన ఉంటారన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే చిట్టెం

సీఎం కేసీఆర్ మార్గదర్శకంలో.. మంత్రి హరీశ్‌రావు సహకారంతో మక్తల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మక్తల్ ప్రగతి సభలో ఆయన మాట్లాడుతూ 2018 ఎన్నికల ముందు నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు ఈ ప్రాంత అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించారన్నారు. నాడు భీమా ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి నియోజకవర్గంలో 2 లక్షల ఎకరాల బీడు భూములకు సాగునీరు అందించారన్నారు. మక్తల్‌కు రెండు వైపులా హైవే.. మరోవైపు రైల్వే లైన్ పూర్తి చేసి ఈప్రాంత అభివృద్ధికి ముందడుగు వేయించారన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసానిస్తాం. మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. పాలమూరు ప్రాజెక్టు పూర్తయితే త్వరలోనే ఊట్కూర్ పెద్ద చెరువుకు సాగుజలాలను తీసుకొస్తానన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం 150 పడకల దవాఖాన కావాలని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి రూ.34 కోట్లను మంజూరు చేశారన్నారు. నేడు హరీశ్‌రావు చేతుల మీదుగా దవాఖానకు భూమి పూజ చేసుకోవడం సంతోషంగా ఉన్నదన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- ధీమా వ్యక్తం చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు
- మక్తల్‌లో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల చెక్కులు అందించిన మంత్రి హరీశ్‌రావు



మక్తల్‌లో దళితబంధు చెక్కును అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావ్

మక్తల్/మక్తల్ టౌన్, అక్టోబర్ 4 : ప్రభుత్వ సంక్షేమ పథకాలను పలువురు లబ్ధిదారులకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అందజేశారు. దళితబంధు చెక్కులను జుట్ల సాగర్, బండారి ఆనంద్, కర్రెం కృష్ణ, జుట్ల మారుతి, జగ్గలి కొండయ్యకు ఎమ్మెల్యేలు చిట్టెం, రాజేందర్‌రెడ్డితో కలిసి మంత్రి అందజేశారు. అలాగే ఉప్పరి లక్ష్మయ్య, చిట్టెమ్మ, విజయ్‌కుమార్, చంద్రశేఖర్, గోవిందుకు బీసీబంధు చెక్కులు, అలాగే మహమూద్, అబ్జుల్ సమద్, మహ్మద్ అస్ఫ్ మజర్, తసీన్‌కు మైనార్టీ బంధు చెక్కులతోపాటు 200 మందికి గృహలక్ష్మి పథకం ప్రొసీడింగ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, గడ్డంగుల సంస్థ చైర్మన్ రజనీ సాయిచంద్, జెడ్పీ చైర్‌పర్సన్ వనజ, రైతుబంధు సమితి జిల్లా సభ్యురాలు చిట్టెం సుచరితారెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్యాల నిజాంపాషా, ఎంపీపీ వనజ, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గుప్తా, మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, రమేశ్ ముదిరాజ్, రవి యాదవ్, విజయ్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, నాయకులు ఉన్నారు.

ప్రజల మనిషి చిట్టెం.. : ఎంపీ మన్నె

మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రజల మనిషిగా నియోజకవర్గంలో పేరుపొందారని మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో చిట్టెంను మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నదని తెలిపారు. దేశంలోనే నెంబర్‌వన్‌గా మారిందన్నారు. మన పథకాలు ఆదర్శంగా నిలిచి పక్క రాష్ట్రాల్లోనూ అమలు చేయాలని అక్కడి ప్రజలు కోరుకున్నారని చెప్పారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి : గిడ్డంగుల సంస్థ చైర్మన్ రజిని

సీఎం కేసీఆర్‌తోనే పాలమూరు జిల్లా సస్యశ్యామలమైందంటే గిడ్డంగుల సంస్థ చైర్మన్ రజనీ సాయిచంద్ అన్నారు. వలసలు, కరువు నుంచి ఉమ్మడి జిల్లా విముక్తి పొందిందన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో జిల్లా కరువుతో విలవిలలాడిందన్నారు. ఉద్యమ నేత కేసీఆర్ సీఎం అయ్యాకే అభివృద్ధి పరుగులు పెడుతున్నదన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చిట్టెం రామన్నను భారీ మెజార్టీతో గెలిపించి గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమన్నారు.

SVS హాస్పిటల్ మహబూబ్‌నగర్
World Arthritis Day – 12th October 2023
FREE ARTHRITIS HEALTH CAMP
ఉచిత ఆర్థ్రైటిస్ వైద్యశిబిరం !
Dates: 5th October to 12th October 2023
Time: 9.00 am to 4.00 pm, Venue: SVS Hospital
SVS హాస్పిటల్‌లో ప్రపంచ ఆర్థ్రైటిస్ దినోత్సవం సందర్భంగా 05-10-2023 నుండి 12-10-2023 వరకు ఉచిత ఆర్థ్రైటిస్ వైద్య శిబిరం జరుగుతున్నది. ఆర్థ్రైటిస్, మోకాళ్ళు మరియు తుంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ ఉచిత వైద్య శిబిరంలో చూయించుకోగలరు. డాక్టర్ సలహాలు, సూచనలతో పాటు ఈ క్రింద తెలుపబడిన పరీక్షలు ఉచితంగా చేయబడును.
• X-Ray (Any) • RF factor • ESR
వివరాలకు : 7893888529 / 6303444232
ఈ మొబైల్ నెంబర్లపై సంప్రదించగలరు.
Dept of Orthopaedics
SVS Medical College Hospital